# బొమ్మ వెనుక

మరికొన్ని కథలు



అంబల్ల జనార్దన్

# BOMMA VENUKA & OTHER STORIES
# AMBALLA JANARDAN

**© Amballa Janardan**

I[st] Edition : January, 2009

Copies : 1000

Cover Artist : **Tulasi Ram (S.T. Ramachary)**

Cover Design : **Amballa Rachana**

Design & Book Making : **Jugashvili**

DTP : **Sowmya Graphics,** Hyderabad

Printed at : **Charita Impressions**, Hyderabad

Please Contact For Copies
**Visalandhra Publishing House**
4-1-435, Bank Street, Vignan Bhavan,
Hyderabad - 500 003, and its Branches

**Navodaya Book House**
Street Opp. Arya Samaj,
Badi Chowdi, Kachiguda, Hyderabad - 500 027.

**Sri Saraswathi Book Depot**
Opp. Worli BDD Chawls, No; 106, Plot No: 24-B,
Shop No:2, Sivaram S. Amrutwar Marg,
Worli, Mumbai-400018, Tel. (022)24929173.

and

**Smt. Amballa Suvarna,**
B / 204, Dheeraj Kiran, II Floor,
Chincholi Bunder Road, Near Infant Jesus School,
Malad (West), Mumbai - 400 064, Phone: (022) 28751550,
Mob. : 9987533225 / 9867667926.
E-Mail: sujamba8@redffmail.com & sujamba8@gmail.com

Price : **Rs. 100/-**

“పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం వారి
పాక్షిక ఆర్థిక సహాయంతో ముద్రితం”

## శుభాకాంక్షలతో స్వాగతం...

**బు**ద్ధి జీవులకు ఆలోచనతో పాటు ఆందోళన, సంవేదన, 'ఆంతరంగిక ఆవేదన' ఎక్కువగా వుంటాయి. అందునా సున్నితమనస్కులయితే ఆ ఆరాటాలన్నీ మరీ ఎక్కువగా ఉంటాయి. సాధారణంగా రచయితలకందరికీ ఈ మానసికావస్థ వుంటుంది. అందులో కొందరికి ఆ అనుభుక్తి మరింత బాధాజనితం అవుతుంది. అలాంటి కొందరిలో అంబల్ల జనార్దన్ ఒకరు.

కవిగా, కథకుడుగా, రచయితగా జనార్దన్ బుద్ధిజీవి. సామాజిక సమస్యల పట్ల, స్పందన హెచ్చు. భావోద్వేగం ఎక్కువ. చూసిన సంఘటనల పట్ల ప్రతిస్పందన అనివార్యంగా రచనకి ప్రేరకమవుతుంది. వర్తమాన సమాజంలో జీవిస్తున్న రచయిత ఆ సమాజ సంక్లిష్టతలకి చలించకుండా ఎలా వుండగలడు ? జనార్దన్ కథలు రాసిందీ, రాస్తున్నదీ ఆ కారణం వల్లనే.

సునిశిత పరిశీలనకి, సున్నితత్వం తోడయిన ఒక విలక్షణమైన మనస్తత్వం కలిగిన సత్ హృదయవ్యక్తి – జనార్దన్. పరిశీలన నుంచీ జీవితాల్ని చదువుకున్నవాడు. తన అనుభవాల్ని కూడా ఆ చదువుకి జత చేసిన వాడు. సున్నిత మనస్తత్వం నుంచీ

జీవనరాగాలు ఇంద్ర ధనస్సుని ఆనందించి ఆహ్వానించ గలిగిన చేవని సాధించుకున్న వాడు. అందువలన అతని కత్తికి రెండువైపులా పదునే. 'నేను తాతయ్యనయ్యానోచ్' అని జీవిత దశావిశేషాల్లో ఒక పరిణామాన్ని ఎంత ఆహ్లాదకరంగా, తాత్త్వికతని జోడించి రాసిన వాడే, దళితవాడలో పుట్టి పెరిగి, సాంఘికంగా ఎదిగి తనవారిని చులకన చేసిన పోతరాజులో పరివర్తననీ, అంత పకడ్బందీగా 'దండుగ' కథలో చిత్రించ గలిగాడు. మిల్లు కార్మికులు సర్వం కోల్పోయి అవస్థల పాలుకావటం, వారిపట్ల కుడిఎడమల దగా ఎలా చోటు చేసుకున్నదో 'ఆక్రందన'లో చిత్రిస్తే, 'కొత్తనీరు'లో ఆధిపత్యం పట్ల ఆరాటమే అనర్థాలన్నింటికీ మూలం అనే సందేశం ఇచ్చారు. 'నష్ట పరిహారం' ప్రభుత్వం పబ్లిసిటీ కోసం పేపర్లకే పరిమితమయ్యే ప్రకటనల పట్ల నిరసగా రాసిన చిన్నకథ. ఇలా కేవలం ఒక భావనకి స్పందించి రాసిన అతి చిన్న కథలూ కొన్ని వున్నాయి.

ఈ సంపుటిలో రెండు చాలా మంచి కథలున్నాయి. వాటిలో ఒకటి 'చెదిరిన గూడు'. బొంబయిలో బట్టల మిల్లులు మూతపడి, నిలువనీడలేక, పొట్ట చేతపట్టుకుని భివండీ వలస పోయారు కార్మికులు. వారిలో గిద్దయ్య ఒకడు. జీవిక కోసం రెక్కల కష్టం. ఆ తరం అయింది. కొడుకు రాజబాబు. ఈ తరం మనిషిగా కుట్టుఫ్యాక్టరీ పెడ్త' అనే ఆశా, కలా కలిగినవాడు. గిద్దయ్య అల్లుడు ఈ సరికే ఇక్కడ చెల్లక దుబాయ్ పోయాడు. సామాజిక వాస్తవికతతో పాటు, తరాల అంతరాలూ, మనుషుల అంతరంగ చిత్రాలూ కలబోసుకున్న కథ.

రెండవది 'అనురాగ సంగమం'. కథా వస్తువు ఇప్పుడు వీస్తున్నగాలే. వృద్ధుల పట్ల సంతానం అనాదరణ, వృద్ధాశ్రమాల ఆవశ్యకత. అయితే, జనార్దన్ ఈ కథలో ప్రవేశపెట్టిన ఇతర రాష్ట్రాల ప్రతినిధులు ఈ ఆశ్రమాన్ని సందర్శించి, ఎన్నెన్నో గడ్డు ప్రశ్నల్ని సంధించటం, వాటికి నిర్వాహకులు డా॥ త్రినాథరావు, ఆయన భార్య వసంత ఇచ్చిన జవాబులు – చాలా తార్కికంగా వున్నాయి. ప్రాసంగిత, సంభావ్యత నూరుశాతం పోషించబడినాయి. కుంటి ప్రశ్నలకూ, నిత్యశంకితులకూ – ఎంతో 'కన్విన్సింగ్' గా వృద్ధాశ్రమాల నిర్వహణ ఆవశ్యకతని చెప్పారు. ఒక అనుకూల వైఖరిని కథాత్మకం చేశారు.

జనార్దన్ కథా రచనని విశ్లేషిస్తూ – వస్తుపరంగా, ఎక్కువ కథల్లో ఆయన వ్యక్తిత్వం ద్యోతకమవుతుంది. మనిషి మంచిదనం పట్ల ఆయనకి అమితమైన విశ్వాసం. అలాగే కుటుంబ వ్యవస్థ విచ్ఛిన్నతకు దారితీసే యే 'విప్లవాత్మక' పరిష్కారాన్నీ ఆయన సూచన ప్రాయంగా కూడా అంగీకరించడు. ప్రత్యక్ష పరోక్ష ప్రమేయంతో మానవ సంబంధా లలో సాత్వికమైన, స్వచ్ఛమైన, మర్మమెరుగని మనస్సునీ, ప్రవర్తననీ కాంక్షిస్తాడు. 'దొరకునా ఇటువంటి సేవ' కథలో భార్యాభర్తల ఉమ్మడి బాధ్యతా సందేశం దీనికి దాఖలా. ఈ వస్తువు ప్రధానంగా సాగిన కథలే 'ఆపద్బాంధవి' 'బొమ్మవెనుక' కూడా. సజావుగా సాగని సంసారాల్లోని వ్యక్తులు – పర్యవసానాలు ఆలోచించకుండా తీసుకునే అవాంఛనీయ నిర్ణయాల పట్ల జనార్దన్‌కి నిరసన ఎక్కువ. అది ఆయన వ్యక్తిత్వంలోని శుభ్రత, స్వచ్ఛత, శుచిత్వం !

మరొక్కమాట. జీవన తాత్త్వికతని ప్రధానం చేసి 'స్థితప్రజ్ఞత' కథ రాశారు. ప్రతి చిన్న సంఘటనకీ వెంటనే చలించి తాను హైరానాపడి, ఇతరులని కష్టపెట్టే తత్వంలేని మిలన్ గాథ ఇది. చిన్న కథ. సందేశం గొప్పది. కథ చెప్పే తీరు స్ఫుటంగా, చక్కగా అమరిన కథానిక.

జనార్దన్ తనకు తెలిసిన సమాజం గురించీ, మనుషుల గురించీ తన కథల్లో తనకు తెలిసిన నిరాడంబర విధానంలో చెప్పారు. కథానికాపరంగా సాంకేతికాంశాల్ని పక్కనబెట్టి కథకుని ఆర్తిని ఆహ్వానిద్దాం. సమస్యల వలయంలో ఈనాడు తల్లడిల్లుతున్న 'మనిషి' పట్ల జనార్దన్‌కున్న సంవేదనని అభినందిద్దాం. కాలం మారుతున్నా, మార్పురాని మధ్యతరగతి దిగువ మధ్యతరగతి శ్రమజీవుల గురించి జనార్దన్ చర్చించిన అంశాల్ని తెలుసుకుని – చెమర్చిన కళ్లకు కొనగోటి స్పర్శని పంచుదాం. తద్వారా మన చిత్త సంస్కారాన్ని విస్తృతపరచుకుందాం. కథా ప్రయోజనం అదేకదా మరి !

ప్రవాసాంధ్రుడుగా జనార్దన్ ఈసరికే ఎంతో సాహితీ వరివస్యని సలిపి ఉన్నారు. ఇప్పటికే వెలువరించిన వారి కవితా, కథా సంపుటాల పేటికకు ఈ 'బొమ్మ వెనుక' మరో అలంకరణ. ముంబయి అంబల్లకు ఆత్మీయ అభినందనలు !

పదండి ముందుకు – అంబల్ల కథానికా పథం ఆహ్వానిస్తోంది !

**విహారి**

హైదరాబాద్
10.01.2009

# కథా పరిపక్వతను చాటే కథలు

**నూ**రేళ్ళ చరిత్ర పూర్తి చేసుకున్న తెలుగు కథా సాహిత్యంలో కోకొల్లలుగా కథలొచ్చాయి. అందులో సింహభాగం కాలక్షేప కథలదే. కొద్దిమంది కథకులే విభిన్న చారిత్రక సందర్భాలకు ప్రాతినిధ్యం వహిస్తూ బహుముఖ జీవిత పార్శ్వాలను ప్రతిబింబించే కథల్ని రాశారు. రాస్తున్నారు. అటువంటి కథా రచయితల్లో ఎన్నదగిన వ్యక్తి శ్రీ అంబల్ల జనార్దన్ గారు.

'బొమ్మ వెనుక' జనార్దన్ గారి మూడో కథా సంపుటి. యిందులో మొత్తం ఇరవై కథలున్నాయి. అందరూ కళ్ళెదురుగా కన్పించే బొమ్మ గురించే ఆలోచిస్తారు. ఆ బొమ్మ వెనుక ఎన్ని బొరుసు కథలో... గుండెల్ని పిండేసే ఎన్నెన్ని నిజాలో. మరుగున పడిన, మరో వైపు దాచేసిన వాస్తవాల్ని వెలికి తీస్తే కన్రెప్పల చాటున ఎగసిపడే ఎన్ని దుఃఖ సముద్రాల్లో... కొన్నిసార్లు వాస్తవం కల్పన కన్నా కఠినంగా ఉంటుంది. విభ్రమానికి లోను చేస్తుంది. ఈ రచయిత నాణేనికి మరోవైపున్న అనూహ్యమైన నగ్నత్వాన్ని, జీవన వాస్తవికతని తన కథల్లో ఆవిష్కరించాడు. మంచి కథల సమాహారంలో ఈ సంపుటిని మలిచాడు.

ఏది మంచి కథ? అనే విషయంలో రకరకాల వ్యాఖ్యానాలున్నాయి. వాస్తవిక జీవన చిత్రణ, శైలీ విన్యాసాలు, వెంటాడే కథలు, గుండెలోని తడిని తట్టిలేపే కథలు, మృగ్యమౌతున్న మానవ సంబంధాల్ని, మంచితనాన్ని మానవత్వాన్ని గుర్తు చేసే కథలు... యిలా చాలా రకాలుగా చెప్పుకోవచ్చు. నామటుకు నేను.... సాటి కథా రచయితగా... మంచి కథని ఎలా నిర్వచిస్తానంటే ఆ కథ చదవగానే 'యింత చక్కటి కథాంశం నాకెందుకు తట్టలేదు' అన్పించాలి. 'యింత గొప్ప కథాకథనం నాకెందుకు పట్టుబడలేదు' అన్పించాలి. 'యిదే కథని నేను రాస్తే యింత గొప్పగా రాయలేనేమో' అని మనస్సాక్షికన్పించాలి. నాకలా అన్పించిన కథలు చాలానే ఉన్నాయి. అలానే ఈ కథా సంపుటిలో కూడా అటువంటి కథలున్నాయి.

ఈ కథకుడు దీనజన పక్షపాతి. బాధా సర్పదష్టులైన బీదాబిక్కీ, కార్మికవర్గం తరఫున వకాల్తా పుచ్చుకుని కళ్ళు నీటి చెలమలయ్యేలా కథలు రాశాడు. 'ఎత్తైన గొట్టం నుండొచ్చే పొగతో, బట్టల మిషీన్ల రణగొణధ్వనితో, కార్మికుల చెమట వాసనతో' నిండి ఉండే ఫీనిక్స్ మిల్లు ప్రముఖ వాణిజ్య సముదాయానికి ఆవాసమైన బహుళ అంతస్థుల భవనంగా మారిన వైనాన్ని, తద్వారా బతుకులు బజారున పడిన గిద్దయ్యా లాంటి వలస చేనేత కార్మికుల దైన్యాన్ని హృద్యంగా చిత్రీకరించిన కథ 'చెదిరిన గూడు'. కడుపు చేత బట్టుకుని బొంబాయిలో ఓ బట్టల మిల్లులో చేరిన పాపయ్య, మిల్లు మూతబడేసరికి గత్యంతరంలేక చిన్నాచితకా పనులు చేసి చివరికి గుండెపోటుతో మరణిస్తే అతని కొడుకు అంజయ్యకూడ మిల్లులో హెల్పర్‌గా చేరి, మిల్లు మూతబడ్డాక ముంబయిలోని మురికివాడల్లోకి మకాం మార్చి, కడు దయనీయమైన జీవితం గడిపిన వైనాన్ని చెప్పే కథ 'పరాయీకరణీయం'. కానీ అతని కొడుకు సూరి ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల హక్కుల పరిరక్షణకు నడుం బిగించినట్టు రాయటం యువతరంలో మొలకెత్తుతున్న ఉద్యమం బీజాలకు ప్రతీక. కథని ముగిస్తూ, 'ఎందరు వూర్కున్నా సూరి మాత్రం వూర్కోడు గాక వూర్కోడు' అనటంలో రచయితలోని ఆశావహదృక్పథం ప్రస్ఫుటమౌతుంది.

మానవ సంబంధాలన్నీ ఆర్థిక సంబంధాలుగా మారిపోయిన నేటి రోజుల్లో, డబ్బుకే తప్ప అనుబంధాలకూ ఆత్మీయతలకూ విలువలేదని వాపోతున్న వారికి వూరట కలిగించే కథ 'పుట్టింటి పట్టుచీర'. గుండెలోతుల్లోంచి పొంగుకొచ్చే ప్రేమని పేదరికం పరదాల వెనక్కి తాత్కాలికంగా నెట్టేసినా చివరికి గెలుపు ఆత్మీయానుబంధాలదే అని చాటి చెప్పిన కథ యిది. కథ చివర్లోని విషాదం మనల్ని అంటి పెట్టుకుని వదల్దు. చాలా కాలం పాఠకులకు గుర్తుండిపోయే కథ. గుండెల్ని మెలిపెట్టే కథ...

భార్యాభర్తల మధ్య అనుబంధాలు బీటలు వారడానికి కారణమౌతున్న అవగాహనా రాహిత్యాన్ని, ఆర్థిక మానసిక కారణాల్ని. మన పడగ్గదుల్లోకి చొచ్చుకొచ్చిన ప్రపంచీకరణ మానవ సంబంధాల్లో చిచ్చుపెట్టడాన్ని చిత్రీకరించిన కథలు 'ఆపద్బాంధవి', 'బొమ్మ వెనుక', 'దొరుకునా ఇటువంటి సేవ'.

కొన్ని కథలు చదివాక, దీనజనోద్ధరణ ఈ కథకుని జీవితాశయమేమో అన్పిస్తుంది. బడుగు వర్గాలకు సేవ చేయటం, వాళ్ళ అభ్యున్నతి కోసం పాటుపడటం, వృద్ధాశ్రమాలు అనాథాశ్రమాలు నెలకొల్పటం 'అనురాగ సంగమం', 'దండుగ', 'మరో తాబేలు – కుందేలు' కథల్లోని ప్రధాన ఇతివృత్తాలు. 'దండుగ' కథలో మరో విశేషముంది. తన మూలాల్ని మర్చిపోయి, తను దోగాడిన మట్టిలోని కమ్మదనాన్ని అమ్మదనాన్ని విస్మరించి, ఉన్నత హోదాలో ఉన్నామని విర్రవీగే వాళ్ళకు చురక అంటిస్తుందీ కథ.

ఈ రచయిత సునిశిత హాస్యంతో పాటు పదునైన వ్యంగాన్ని కూడా బాగా పండించగలడనడానికి నిదర్శనాలు 'తూర్పు పడమరైతే', 'నా కథకు బహుమతొచ్చిం దండోయ్' కథలు. యివి కితకితలు పెట్టడమే కాదు మనచేత ఆలోచింపచేస్తాయి కూడా.

వత్తిడితో కూడుకున్న బాధ్యతాయుతమైన ఉన్నతపదవులు నిర్వర్తించే వాళ్ళకు మాత్రమే తట్టే కథా వస్తువులు 'స్థిత ప్రజ్ఞత', 'విరామం'. పగలనకా రాత్రనక ఉద్యోగ బాధ్యతల్లో తలమునకలవుతూ 'హోదా, డబ్బా యిచ్చే సుఖానికి బందీలమై నిజమైన ఆనందానికి ఎంత దూరంగా ఉన్నామో ఈ రోజు తెలియవచ్చింది' అంటాడు విరామం కథలో చలపతి. 'యిన్ని సంవత్సరాల నా అనుభవంతో నేను నేర్చుకున్నది డబ్బుతో సుఖం కొనవచ్చుకాని సంతోషంగా ఉండలేము. సంతృప్తిలోంచి సంతోషం వస్తుంది. దానికి డబ్బే ప్రధానం కాదు. ఇప్పటిదాకా బతికాను. ఇప్పుడు జీవిస్తాను' అంటాడు.

ఉన్నత హోదాలో బాధ్యతలు నిర్వర్తించిన జనార్దన్‌గారి జీవితానుభవంలోంచే ఈ కథ పుట్టి ఉంటుంది. వేగం నేడు వేదంలా మారి, పదవులవెంట, ప్రమోషన్ల వెంట మనిషి పరుగు పెడ్తున్న వైనం, మానవతా విలువలకన్నా ఉద్యోగ సోపానాల్లో పైపైకి ఎగబాకటమే జీవిత ధ్యేయంగా మారిన నేటి రోజుల్లో ఈ కథ చాలా మందికి కనువిప్పు కలిగిస్తుందనడంలో అతిశయోక్తి లేదు. కొంతమంది చెప్తారు. కొంత మంది చేస్తారు. కొంతమంది చెప్పింది చేస్తారు. ఈ రచయిత నీతులు, హితోక్తులు చెప్పటమే కాదు చేసి చూపిస్తాడు అనడానికి ఉదాహరణ తన పదవిలో మరింత ఎత్తుకి ఎదగడానికి అవకాశమున్నా, స్వచ్ఛంద పదవీ విరమణ చేసి, తను నమ్మిన జీవితాన్ని మనసారా జీవించడానికి పూనుకోవటం.

ఇతని కథల్లోని వస్తువైవిధ్యం అబ్బురపరుస్తుంది. అపారమైన జీవితానుభవం, అద్భుతమైన పరిశీలనా శక్తి, అనంతమైన సంవేదన ఉంటే తప్ప ఇది సాధ్యం కాదు. వస్తు విస్తృతితో పాటు ఇతనికి భాషమీదున్న పట్టు విస్మయపరుస్తుంది. తెలంగాణ యాసతోపాటు, ముంబయిలోని తెలుగువాళ్ళు మాట్లాడే భాషని, చక్కటి పద ప్రయోగాల్ని, పైపెచ్చు చాలా మంది విస్మరిస్తోన్న తెలుగు సామెతల్ని, నుడికారాల్ని ప్రతిభావంతంగా ఉపయోగించగల దిట్ట. ఈ కథల నాణ్యత, సాధికారత హెచ్చు స్థాయిలో ఉండటానికి ఇవీ దోహదపడ్డాయి.

జీవిత గాంభీర్యానికి, భాషా మాధుర్యానికి, కథన చాతుర్యానికి ఈ కథలు చక్కని ఉదాహరణలు. బండారు అచ్చమాంబ, గురజాడ నుండి ప్రారంభమైన తెలుగు కథ నేటికి ఒక సలక్షణ రూపాన్ని సంతరించుకుని, వందేళ్ళు పూర్తి చేసుకుని పండుగ చేసుకుంటున్న శుభ తరుణంలో తెలుగు కథా పరిపక్వతను చాటే కథలతో 'బొమ్మ వెనుక' కథా సంపుటాన్ని వెలువరిస్తోన్న శ్రీ అంబల్ల జనార్దన్ గార్నిఅభినందిస్తున్నాను.

**సలీం**

హైదరాబాద్
20.01.2009

# నా మాట

**నమస్కారమండీ !**

2004లో నలభై కథలతో “అంబల్ల జనార్దన్ కథలు వెలువరించినపుడు మున్ముందు ఇంకో కథల సంపుటి తీసుకొస్తానని ఊహించలేదు. కాని నా కలం ఆగనంది. అడపా, తడపా తన ఉనికిని చాటుకుంది. పర్యావసానమే ఈ కథా సంపుటి. పదిహేనేళ్ళ క్రితం నేను కథా రచనకు పూనుకున్నప్పటి నుండి ఇప్పటి దాకా సాహిత్య రంగంలో ఎన్నో మార్పులు చోటుచేసుకున్నాయి. రాసేవారి రాశి పెరిగింది. వాసి పెరిగింది. అన్ని తరగతుల వారు, అన్ని రంగాలవారు రచనా రంగంలో అడుగు పెడుతున్నారు. వస్తు వైవిధ్యం కూడా విస్తృతమైంది. రచనలు సమకాలీన పరిస్థితులకు అద్దం పడుతున్నాయి. ఇది మంచి పరిణామం. కాల్పనిక సాహిత్య పఠనం తగ్గినప్పటికీ, ఇంకా కొందరు పాఠకులు కథకులను, నవలా రచయితలను ప్రోత్సహిస్తూనే ఉన్నారు. మునుపెన్నడూ లేని కథా సంపుటాలు వెలువడుతున్నాయి. పుస్తకం కొని చదువేవారు కరువని తెలిసిన రచయితలు, పుస్తకాలను ఉచితంగా ఇవ్వడానికి వెనుకాడడంలేదు. ఏదో విధంగా పఠనాసక్తి కొనసాగింప చేయాలనీ, తమ రచనలపై స్పందన చవి చూడాలనీ, ప్రతి రచయిత తహతహలాడుతాడు. కంటి తుడుపులాగా అయినా పాఠకులు రచయితలను సంతృప్తిపరచాలి. వారికి పోస్టుకార్డు ద్వారానైనా తమ స్పందనని తెలుపాలి. ఇదినా ఆశ, ఆకాంక్ష. అది అత్యాశకాదని పాఠకులు గమనించి తమ అభిప్రాయాలని తెలపాలని కోరుతున్నాను.

ముందు మాట రాసిన శ్రీ జొన్నలగడ్డ సత్యనారాయణమూర్తి (విహారి),
శ్రీ సలీం గార్లకు
నేటి నిజం దినపత్రిక సంపాదకులు శ్రీ బైస దేవదాస్ మరియు
ఇందులోని కథలను ప్రచురించిన ఆయా పత్రికల సంపాదకులకు
నా తెలుగు సాహిత్య 'పిచ్చి'ని సహించి, భరిస్తున్న నా కుటుంబ
సభ్యులు : శ్రీమతి సువర్ణ, కుమారుడు కిరణ్, చిన్నకుమార్తె రచన,
పెద్దమ్మాయి అరుణ, అల్లుడు మయూర్‌నాయిక్, మనవలు సుమేర్,
అవ్యక్త్‌లకు
కవర్ ఆర్టిస్ట్ తులసీరాం గారికి
ఈ గ్రంథరూపకర్త శ్రీ జుగాష్‌విలి
డిటిపి చేసిన సౌమ్యగ్రాఫిక్స్
చరిత ఇంప్రెషన్స్ వారికి
నా సాహితీ ప్రస్థానంలో చేయూతనందించిన ఎందరో మహానుభావులు
అందరికీ ...

**కృతజ్ఞతలు**

***అంబల్ల జనార్ధన్***

సంక్రాంతి
14.1.2009

B / 204, Dheeraj Kiran, II Floor,
Chincholi Bunder Road, Near Infant Jesus School,
Malad (West), Mumbai - 400 064,
Phone: (022) 28751550,
Mob. : 9987533225 / 9867667926.
E-Mail: sujamba8@redffmail.com & sujamba8@gmail.com

# ఇదీ వరస


- నేను తాతనయ్యానోచ్! ........................ 17
- స్థిత ప్రజ్ఞత........................................ 27
- ఆపద్బాంధవి ..................................... 30
- బొమ్మ వెనుక ................................... 36
- బర్కతు ............................................. 48
- భద్రత ............................................... 51
- దండుగు ........................................... 54
- ఆక్రందన ......................................... 66
- పుట్టింటి పట్టుచీర ............................... 69
- కొత్తనీరు .......................................... 75
- చెదిరిన గూడు ................................... 79
- తూర్పు పడమరైతే ............................... 85
- దొరుకునా ఇటువంటి సేవ... ................ 89
- నష్ట పరిహారం ................................... 96
- అనురాగ సంగమం ............................. 101
- మరో తాబేలు – కుందేలు ..................... 114
- నా కథకు బహుమతొచ్చిందండోయ్ ! ....... 121
- విచిత్ర గుప్తీయం ................................. 129
- పరాయికరణీయం ............................... 135
- విరామం ........................................... 141
- నేల మీద సాగు .................................. 148

ఎవరేమన్నారు? ................................. 150

# నేను తాతనయ్యానోచ్!

సాయంత్రం నాలుగు గంటలు. ఆఫీసులో ఓ ముఖ్యమైన సమావేశంలో వున్నాను. మొబైల్ మోగింది. చూస్తే ఇంటి నుంచి. వెంటనే కట్ చేసి మీటింగ్‌లో మునిగిపోయాను.

మీటింగ్ ముగిసేసరికి అయిదు గంటలు. నా సీట్లోకొచ్చి ఇంటికి ఫోన్ చేశాను.

“అక్కకు అబ్బాయి పుట్టాడు నాన్నా. మీరేమో ఫోన్ కట్ చేశారు. మళ్ళీ మీరు ఫోన్ చేస్తారేమోనని చూసి, చూసి అమ్మ ఇప్పుడే హాస్పిటల్‌కు వెళ్ళింది” మా అబ్బాయి చెప్పాడు.

అంటే నేను, నేను, తాతనయ్యాను !

ఆ తలపే మనసును పులకింపజేసింది.

“సరే నేను నేరుగా హాస్పిటల్‌కు వెళతాను” ఫోన్ పెట్టాను.

స్నేహ! నా నోటి నుంచి ఊడిపడ్డ రత్నం (మా అమ్మాయిది నా పోలికే) నా కళ్ళముందే పెరిగి పెద్దయిన మొక్క! అప్పుడే అమ్మయింది! నలభై అయిదేళ్ళకు నన్ను తాతను చేసింది. నా మనసు మనసులో లేదు. ఎప్పుడు నా మనవణ్ణి చూస్తానా అనే ఆతృత. వెంటనే ప్యాకప్ చేసి హాస్పిటల్‌కు బయలుదేరాను.

హాస్పిటల్లో!

స్నేహ పొత్తిళ్ళలో బాబు!   నా మనువడు ! అలా చూస్తూనే వున్నాను.

“బావా! ఇక్కడ మేము కూడా ఉన్నాము. ఓ కన్ను ఇక్కడ కూడా పారేయండి. ఎంతసేపలా చూస్తారు? మీ మనవడే. మీ పోలికే!”

మా మరదలి మాటలతో ఈ లోకంలోకి వచ్చాను.

“వాడికి మనవడు కాని, నీకు మాత్రం కొడుకు కాడా ఏమిటి ? నువ్వు గంటల తరబడి చూడగా లేనిది, మావాడు కొన్ని సెకండ్లు చూసినంతమాత్రాన దిష్టితగలదులే” మా అమ్మ చురక అంటించింది.

అది స్పెషల్ రూం. మా వియ్యపురాలు, వాళ్ల తాలూకు బంధువులు, మా తాలూకు బంధువులు, వీరందరితో స్పెషల్ రూం కోలాహలంగా వుంది.

పసివాడ్ని కొందరు అమ్మాయి పోలికంటే, కొందరు మా అల్లుడి పోలికన్నారు. మా మరదలి లాంటి కొందరు, నా పోలికన్నారు. ఇలా ఎవరి తాలూకు వాళ్ళు వాళ్ళవాళ్ళ పోలికలను ఆ పసివానిలో చూసుకున్నారు. నాకైతే మా అమ్మాయి స్నేహ, అల్లుడు కిరీటిల పోలికలు కనిపించాయి. కళ్ళు స్నేహవయితే, ముక్కు కిరీటిది. నోరు మాత్రం నాలా వెడల్పుగా వుంది.

నా పిచ్చిగానీ, పుట్టగానే పోలికలు కనిపెట్టగలమా? బాబు పెరుగుతున్నకొద్దీ ముఖ కవళికల్లో మార్పులు వస్తాయి. తల షేపు కూడా మారుతుంది. మూణ్నెల్లకి గాని స్పష్ట ముఖకవళికలు ఏర్పడవని ఎక్కడో చదివినట్లు జ్ఞాపకం.

స్నేహ ముఖంలో ఓ వింతకాంతి. ఓ నిండుదనం. మందహాసంతో అందరి అభినందనలు అందుకుంటోంది. తన బాబును అపురూపంగా  చూసుకుంటోంది. లాలనగా పాలు పడుతోంది. స్నేహ పుట్టినప్పుడు, శ్రీమతి ముఖ కవళికలు, హావభావాలు జ్ఞప్తికి వచ్చాయి. దాదాపు అదే ఆనందం. కళ్ళలో అదే తృప్తి. అందుకేనేమో ఆడవారికి మాతృత్వం ఓ వరమంటారు. పాప బోసినవ్వులో తాము పడ్డ ప్రసవ వేదన మరచిపోతారు వారు.

“ఓ బావగారూ! మళ్ళీ మీ కలల్లోకి వెళ్ళిపోయారా ? లేక కథకి ప్లాటు గురించి ఆలోచిస్తున్నారా ? మీరు కాస్త బయటికి వెళితే నర్సులు వాళ్ళ డ్యూటీ చేస్తారట.”

“ఓ సారీ!” అని, కళ్ళతోనే స్నేహకి వీడ్కోలు చెప్పాను.

అయిదవ రోజు స్నేహని, బాబుని హాస్పిటల్ నుంచి తీసుకొచ్చాం. ఇరుగుపొరుగు వారితో, వచ్చి పోయే బంధువులతో ఇల్లంతా సందడే సందడి. మళ్ళీ పోలికల చర్చ,

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=128**